ప్రజా జ్యోతి ఖమ్మం

## మోడీ తోనే టిడిపి వినోద్ రావుకే కమ్మ సమాజం ఓటు

- కమ్మ ఆత్మీయ సమ్మేళనంలో వక్తల స్పష్టీకరణ
- ఎన్టీఆర్, చంద్రబాబులపై ప్రశంసలు
- కమలాన్ని గెలిపించి మోడీని బలపరచాలి: బస్తర్ మహారాజు పిలుపు



5 లో

# మూడో నెంబర్ గుర్తుందా! విక్టరీ వెంకటేష్

- సింగిల్ హ్యాండ్ కి ఓటు వేయండి
- ఆర్ఆర్ఆర్ ని గెలిపించండి
- సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్
- కమాన్ ఖమ్మం అంటూ వెంకీమామ సందడి
- ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి

**ఖమ్మం ప్రతినిధి మే 7 ప్రజా జ్యోతి :** అమ్మా అక్క బాబూ.. తాతా చెల్లి. తమ్ముడూ ఈవీఎంలో మూడో నెంబర్ "గుర్తుం"దా! అదేనండి మన హస్తం గుర్తు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మన ఆర్ఆర్ఆర్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని మయూరి సెంటర్ నుంచి పాత బస్టాండ్, జెడ్పీసెంటర్, పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ వరకు రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి, అభ్యర్థి ఆర్ఆర్ఆర్ పాల్గొన్న ఈ రోడ్ షోలో వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే ! అక్కడ భద్రాచలంలో శ్రీ రాముడు ఇక్కడ ఖమ్మంలో రఘురాముడు అలాంటి రఘురాముడికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. అందరికీ "గుర్తుం"ది ! కదా మే 13..! ఆ రోజు ఈవీఎంలో మూడో నెంబర్ హస్తం గుర్తుకు వేయండి. ఓటు వేయడం మన బాధ్యత మన హక్కు అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

### ఎనీ టైం ఎనీ సెంటర్ అంటూ వెంకీ మామ సందడి...

లిఎనీ టైం ఎనీ సెంటం సింగిల్ హ్యాండ్ రఘురాముడు. ఖమ్మం. ఖమ్మం. ఖమ్మం. కమాన్ అంటూ సినీ హీరో వెంకీ మామ నగరంలో సందడి చేశారు. మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగిన రోడ్ షోలో ఖమ్మం ప్రజానీకం వెంకటేష్ చూసేందుకు ఉత్సాహకత చూపారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన రోడ్ షో ఆద్యంతం ఖమ్మం ప్రజానీకాన్ని అలరించింది. అడుగడుగునా వెంకటేష్ కు నీరా'జనం' పలికారు. అభివాదం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఆర్ఆర్ఆర్ ను గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు.



## మోడీ గెలిస్తే రిజర్వేషన్లు మాయం

- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ సంగని మల్లేశ్వర్

2లో

## జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి మే 7 ప్రజా జ్యోతి:** జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడిఓ లు, మునిసిపల్ కమీషనర్లు, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లతో త్రాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి దృష్ట్యా అధికారులు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బుధవారం సాయంత్రంలోగా ఖమ్మం నగరపాలక సంస్థ కు నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరాలో నాణ్యత విషయమై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి సురక్షిత త్రాగునీరు సరఫరా చేస్తున్నప్పటికీ ఎక్కడైనా లీకేజీలు ఉంటే నీరు కలుషితమవుతుందని, ఇందుకై జాగ్రత్తలు తీసుకోవాలని, లీకేజీలను వెంటనే నియంత్రించాలన్నారు. త్రాగునీటి వనరులు లేని ప్రాంతాలకు ట్యా%శీ%కర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. క్రొత్త కాలనీలకు లైన్లు వేసి, కనెక్షన్లు ఇచ్చి, నీటి సరఫరా కు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. బోర్లు ఎండిపోయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. త్రాగునీటి సమస్యలకు వెంటనే స్పందించాలని, అధికారులు సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ వి పి గౌతం





**ఖమ్మం ప్రతినిధి మే 7 ప్రజా జ్యోతి:** చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పనుల క్రింద చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని చిన్న/సన్నకారు రైతులు సంబంధిత ఎంపిడివో, అదనపు ప్రోగ్రాం అధికారులను సంప్రదించి, ట్రాక్టర్ రవాణా ఖర్చును భరించి, ఉచితంగా పూడిక మట్టిని తమ పంట పొలాలకు తీసుకెళ్లవచ్చని ఆయన అన్నారు. ఉపాధి హామీ క్రింద జిల్లాలోని 20 మండలాల్లో 304 చెరువు పూడికతీత పనులు 277 గ్రామ పంచాయతీలో జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెరువు పూడికతీత ద్వారా వచ్చిన మట్టిని ఇప్పటి వరకు 3820 మంది రైతులు తమ పొలాలకు తరలించుకుంటున్నట్లు ఆయన అన్నారు. పూడిక మట్టితో చాలా లాభాలు ఉన్నట్లు, పూడిక మట్టి పంటకు జీవమని కలెక్టర్ అన్నారు. చెరువు మట్టిలో ఎన్నో పోషక విలువలుంటాయని, తగినంత పాళ్లలో నత్రజని, పొటాషియం, ఫాస్పరస్, జింక్, బోరాన్, సేంద్రియ కార్బన్ పదార్థాలు, మొక్కల ఎదుగుదలకు దోహదం చేసే బ్యాక్టీరియా లు పూడిక మట్టిలో ఉన్నాయని పరిశోధనల్లో తేలిందని ఆయన తెలిపారు. రైతులు పూడిక మట్టి వాడడం వల్ల 50 శాతం రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని ఆయన అన్నారు. పూడిక మట్టి పంటలకు సేంద్రియ ఎరువుగా పనిచేస్తుందని, రైతుల పంట సాగుకు అయ్యే ఖర్చు కూడా తగ్గి, భూసారం పెరిగి అధిక దిగుబడులు వస్తాయని, పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఈనెల 10లోగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన చేపట్టాలి జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మే 7 ప్రజా జ్యోతి:** పోలింగ్ కేంద్రాల కనీస సౌకర్యాల కల్పన పనులు ఈ నెల 10 లోగా పూర్తి చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13న లోకసభ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా పోలింగ్ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు ఒక రోజు ముందుగానే చేరుకుంటాయని, అందుకు వీలుగా ఈ నెల 10 లోగా మంజూరు పనులన్నీ పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 438 పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు రూ. 13.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ. 25 నుండి 50 వేలు అడ్వాన్స్ గా ఇచ్చామన్నారు. ఎంపిడిఓ లకు రూ. లక్ష చొప్పున నిధులు విడుదల చేశామన్నారు. ఎంపిడిఓ లు పనుల పూర్తికి బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో క్రొత్తగా టాయిలెట్ కమ్ బాత్రూం ల నిర్మాణాలకు మంజూరులు ఇచ్చినట్లు, ఇట్టి పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ సిబ్బందికి నీటి అవసరాలకు సంప్ లు లేని పాఠశాలలకు ద్వారా నీటి సరఫరా చేసినట్లు, అట్టి ఇబ్బందులు కలగకుండా ఆయా పాఠశాలల్లో సంప్ ల నిర్మాణాలకు మంజూరులు ఇచ్చామని, అట్టి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఎస్డీఎఫ్, సిడిఎఫ్ ల క్రింద చేసిన మంజూరు పనులు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ రోజుకు ముందు రోజు, పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో క్యూ లో ఉన్న ప్రతిఒక్కరికి నీడ ఉండాలని, ఈ దిశగా షామియానాల ఏర్పాటుకు కార్యాచరణ చేయాలన్నారు. చల్లని



త్రాగునీరు అందించాలని ఆయన తెలిపారు. వడ గాలుల దృష్ట్యా పోలింగ్ సిబ్బంది సౌకర్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ రోజున సీనియర్ సిటీజన్స్, దివ్యాంగుల రవాణాకు వాహనాలు ఏర్పాటుచేస్తున్నట్లు, అట్టి వాహనాలకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు స్టిక్కరింగ్ చేయాలని, ఈ వాహనాలను పోలింగ్ కేంద్రం లోపలకు క్యారిడార్ వరకు అనుమతించేలా చూడాలని ఆయన తెలిపారు. ఏర్పాట్లలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ తో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఇఓ సోమశేఖరశర్మ, జెడ్పీ సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, విద్యాశాఖ ఇఇ నాగశేషు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## పార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోదరావు గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింట ప్రచారం.

**ఖమ్మం అర్బన్ మే 7 ప్రజా జ్యోతి:** ఖమ్మం రఘునాథపాలెం మండలం 46వ బూత ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోదరావు గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింట ప్రచారం చేయడం జరిగింది . ఈ సంధర్భంగా ఖమ్మం జిల్లా ఎస్సి మోర్చ కార్యవర్గ సభ్యులు ఈర్జల రాంబాబు మాట్లాడుతూ భారత దేశం ప్రపంచంలోనే నెంబరే వన్ స్థాయినికి చేరువయ్యే రోజు త్వరలో రానున్నది అది దానికి కారణం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. ఉగ్రవాదం లేకుండా భారత దేశప్రజలు స్వేచ్చగా జీవిస్తున్నారు, దీనికి కారణం మోదీ అని చెప్పినారు. అందుకే ఖమ్మం జిల్లా మరింతగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ వినోదరావును గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ర అధ్యక్షులు రేగళ్ళ యశ్వంత్, ఎలిషా, సంగీతరావు, గోపిచంద, వినయ్, ఉపేందర్, శివమని పాల్గొన్నారు.

## ఓటరు మార్క్స్ కాపీ రూపకల్పన పటిష్టంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మే7 ప్రజాజ్యోతి:** ఓటరు మార్క్ కాపీ రూపకల్పన జాగ్రత్తగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన జిల్లా కలెక్టరేట్ లో మార్కుడ్ కాపీలను రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ జారీచేసిన వారికి సంబంధించి ఓటరు జాబితాలో పిబి మార్కింగ్‌ని రిటర్నింగ్ అధికారి ఈ సందర్భంగా పరిశీలించారు. విధుల సిబ్బం దికి సూచనలు చేస్తూ, అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారిగా ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. రిటర్నింగ్ అధికారి తనిఖీ సందర్భంగా డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు తదితరులు ఉన్నారు.





# కాంగ్రెసులో చేరిన ఉమాశంకర్.

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి.

**కారేపల్లి,మే7,ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం తొడితలగూడెం ఎంపీటీసీ, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమాశంకర్ మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మంలోని కాంప్ కార్యాలయంలో ఉమాశంకర్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సింగరేణి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఉమా శంకర్, ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలన్నారు. ఉమా శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ పెరిగిందని, అందుకే తన వంతుగా అభివృద్ధి, సంక్షేమంలో పాలు పంచుకోవడానికి పార్టీలో చేరా నన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టాక 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తోందని, ఇకముందు కూడా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులిగండ్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## బాజూమల్లాయిగూడెంలో విద్యుత్ వైరు తగిలి గేదేలు మృతి.



**కారేపల్లి, మే 7, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో రెండు రోజుల నుంచి వీచుస్తున్న ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. తెగిన నేలపై పడిన విద్యుత్ వైర్లను తాకి రెండు పాడి గెదెలు మృతి చెందిన ఘటన మంగళవారం బాజుమ ల్లాయి గూడెం పరిధిలో చోటు చేసు కుంది. బాజు మల్లాయిగూడెం సమీ పంలో సోమవారం వీచిన ఈదురు గాలులకు కరెంట్ వైర్లు తెగి పడ్డాయి. పుసులూరి రాంబా బు, కొంక రాము లకు చెందిన పాడిగేదెలు ఆ ప్రాంతానికి మేతకు వెళ్ళిన క్రమంలో నేలపై పడిన విద్యుత్ వైర్లు తాకి విద్యు ద్ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన పాడిగేదేల రైతులను విద్యుత్ అధికారులు ఆదుకోవాలని చీమలపాడు మాజీ సర్పంచ్ మలోత్ కిషోర్ డిమాండ్ చేశారు.

# సత్య నాగ స్వచ్ఛంద సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఓఆర్ ఎస్,మజ్జిగ,మంచినీరు,అరటి పండ్లు పంపిణీ

**కల్లూరు మే 07(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రము అంబేద్కర్ సెంటర్,మదిర రోడ్ లో ఉన్న సత్య మొబైల్ దుకాణం వద్ద ఉన్న బస్ షెల్టర్ లో మంగళవారం సత్యనాగ స్వచ్ఛంద సేవా సొసైటీ డైరెక్టర్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిలర్ ఆఫ్ పీపుల్ తెలంగాణ వైస్ చైర్ పర్సన్ కావేటి రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంచినీరు మజ్జిగ ఓఆర్ఎస్ ద్రావణం అరటి పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమనకు మండల ప్రభుత్వ వైద్య నిపుణులు డాక్టర్ నవ్య కాంత్ చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో తల్లిదండ్రులను వదిలేసి అనాధాశ్రమంలో చేర్పించి వారి ఆలనా పాలనా చూడకుండా ఉంటున్న రోజుల్లో తల్లిదండ్రుల మీద ప్రేమతో ఒక సొసైటీ ఏర్పాటు చేయటం గర్వకారణం అదే ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేయడం సంతోషం గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కావేటిరాధాకృష్ణమూర్తి మాట్లా డుతూ మా అమ్మ నాన్న పేరు మీద జ్ఞాపకార్ధంగా సత్యా నాగ స్వచ్ఛంద సేవా సొసైటీ ఏర్పాటు చేయుటకు నా మిత్రుడు ఎన్జీవో శ్రీనివాస్ మరియొక మిత్రుడు రంజిత్ సహాయ సహకారాలు నాకు చాలా అవసరం పడ్డాయి వారు నా కోరికను అర్ధం చేసుకొని వారి వంతు సహాయంతో ఈ సంస్థ ఏర్పాటు చేయటం జరిగినది. ఈ సంస్థ ద్వారా కొంతమందికి చేయూత నివ్వడం వారికి అన్ని విధాలుగా నీతిగా నిజాయితీగా న్యాయంగా చేయాలని కోరికతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ



వంతు సహాయంగా మా సంస్థ ద్వారా కొంతమందికి ఆర్థిక సహాయం చేసి వాళ్ళని ఆదుకోవాలని కోరిక ఉన్నది కావున ఎవరైనా దాతలు ఉంటే నా సంస్థ ద్వారా లేనివారికి నిరుపేదలకు అండగా నిలవాలని నా కోరిక అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావేటి దేవి హర్ష,నెల్లూరి ధనలక్ష్మి,నెల్లూరి వరలక్ష్మి, నెల్లూరి ప్రశాంత్ కుమార్,ఎన్జీవో శ్రీనివాస్,అక్షిత మీడియా సీఈఓ రంజిత్,ఈవో కృష్ణారావు,కాటమనేని వెంకటేశ్వరరావు,దాసరి డేవిడ్ రాజ్, ప్రభాకర్,నరేష్,కోట పుల్లయ్య,గుండపనేని రామారావు, రామడుగు రామకృష్ణ,అప్పి రెడ్డి,శంకర్, యాసా శ్రీకాంత్,వుడల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ మట్టా.

- టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి 25 కుటుంబాలు చేరిక
- అందరం ఐక్యంగా పని చేద్దాం... రఘురాం రెడ్డికి గెలుపు బహుమతినిద్దాం.. డాక్టర్ మట్టా.

**సత్తుపల్లి,మార్చి7 (ప్రజాజ్యోతి) ఆర్.సి :** మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి 25 కుటుంబాలు రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం నాడు కాంగ్రెస్ తీర్థం చేపట్టినారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ విజయ కుమార్ మాట్లాడుతూ అందరం ఐక్యంగా ఉండి రానున్న పార్లమెంటరీ ఎలక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న రఘు రామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలుపు బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ రోజుల్లోనే సంక్షేమ పథకాలు ప్రజలు చేరేలా చర్యలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని కొని యాడారు. అన్నివేళలా అందరికి అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీర్చడానికి మా కుటుంబం మొత్తం సిద్ధంగా ఉన్నది అన్నారు. టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి



చేరుతున్నారంటే కేవలం అభివృద్ధిని చూసి చేరుతున్నారని ముందు ముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకై రుణపడి ఉంటా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ భాష, గాదె చెన్నారావు, గోపాలరావు, గఫార్, కంటే నాగలక్ష్మి ,సలీమా ఖాతూన్ తదితరులు ఉన్నారు.

# నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు....

**టవైద్యుల పై దాడిని ఖండిస్తూ నిరసన...**

**సత్తుపల్లి, మార్చి7:(ప్రజా జ్యోతి)ఆర్సి:** కోరుట్ల వైద్యులపై దాడి జరిగిన సంఘటన గురించి సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంంగళవారం వైద్యులు సిబ్బంది నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఆరోగ్య సమస్యలపై వైద్యం అందిస్తున్నామని తమకు రక్షణ లేకపోతే ప్రజల ప్రాణాలు ఎలా కాపా డాలి, వైద్యులును హతమార్చేందుకు పెట్రోలు డీజిల్ తో దాడి చేయడం హేయ కరము అన్నారు... వైద్య సిబ్బందికి సెక్యూరిటీగా ప్రభుత్వం ప్రత్యేక జీవోను ఏర్పాటు చేసి రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కిరణ్, శివకృష్ణ, స్రవంతి ,సురేష్ ,సాంబశివ వినీష్,సాల్విన్, విజయలక్ష్మి ఆంజనేయులు తదితరులున్నారు.



# రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించాలని వెంగన్నపేటలో ప్రచారం, బ్యాలెట్ నమూనా పంపిణీ..

**తల్లాడ, మే 7 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు తల్లాడ మండలంలోని వెంగన్నపేట గ్రామంలో పోస్టర్లు, నమూనా బ్యాలెట్ చూపిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్ళీడి కోటేశ్వరరావు నాయకత్వంలో ఎక్కిరాల నాగేశ్వరరావు, గుర్రాల శ్రీను, సీనియర్ నాయకులు ఎక్కిరాల పెద్ద శ్రీనివాసరావు, సోంబత్తిని శ్రీను కరపత్రాలు, బ్యాలెట్ నమూనా ఆవిష్కరించి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ నగదు జమ చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వాన్ని బలపరిచేందుకు ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



కార్యకర్తలు వేము మాణిక్యం, ఎక్కిరాల ప్రకాశం, బూరుగుమ్మల తిరుపతిరావు, వేము వెంకన్న, ఎక్కిరాల రవి, ఎక్కిరాల రవికుమార్, వేము వెంకటేశ్వర్లు, గుర్రాల సుశీల పాల్గొన్నారు.

# బిజెపికే మా మద్దతు వాసిరెడ్డి రామనాథం

**ఖమ్మం మే 7 ప్రజా జ్యోతి :** ఈరోజు తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన ప్రెస్ మీట్ మరియు సమావేశం జరిగింది, ముందుగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ ఎన్డీఏ తో పొత్తులో భాగస్వామ్య మై వెళ్తున్న సందర్భంగా తెలంగాణలో కూడా ఎన్డీఏకు తెలుగుదేశంపార్టీ మద్దతిస్తుందని తెలంగాణలో టీడిపి పార్టీ అభ్యర్థి పోటీలో లేనందున ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్న తాంధ్ర వినోద రావుకి అధిష్టానం నిర్ణయం ప్రకారం కార్యకర్తలు ఓటు వేసి పూర్తి మద్దతు ఇస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణకర్, మల్లాది హనుమంతరావు, కేతినేని హరీష్, కన్నేటి.పృద్వి,మల్లెంపాటి అప్పారావు, కాపా కృష్ణ మోహన్, కనుకుంట్ల కుమార్, గుత్తా సీతయ్య, చేకూరి చలపతిరావు, ఆరెం



వరలక్ష్మి, చుండూరు రాజేశ్వరి, మేడేపల్లి రాణి, కల్యాణపు లక్ష్మీపతి, బీజేపీ నాయకులు కనగాల వెంకటరామయ్య, నున్నారవి, చావా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల నేస్తం

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి

**వైరా, మే 07 (ప్రజా జ్యోతి ):** ఖమ్మం జిల్లా వైరా మండలం ముసలి మడుగు, కెజీ సిరిపురం, పుణ్య పురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో పొంగులేటి సతీమణి మాధురికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసి చూపించారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీ ని గెలిపిస్తే జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆమె అన్నారు. పుణ్య పురం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు పార్టీ నాయకులు



ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పొంగులేటి సతీమణి మాధురి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోతు విజయభాయి, బొర్రా రాజశేఖర్, రాంపూడి రోశయ్య, కట్ల రంగారావు, వెంకట నర్సిరెడ్డి, మచ్చ వెంకటేశ్వరరావు, సిరిపురం మాజీ సర్పంచ్ ప్రసు మాంబ, మచ్చ నరసింహారావు, పమ్మి అశోక్ , నంబూరు కనకదుర్గ, గద్దే మల్లికార్జున్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

**విశ్రాంత ఉద్యోగుల కు ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరం....**



**సత్తుపల్లి ,మార్చి7:(ప్రజా జ్యోతి) ఆర్సి:** పట్టణంలోని జవహర్ నగర్ లో గల విశ్రాంతి ఉద్యోగుల భవనంలో మంగళవారం శరత్ మాక్స్ విజన్ వరంగల్ ఆధ్వర్యంలో కంటివైద్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి మొత్తం 15 మందికి వైద్య పరీక్షలు నిర్వ హించి, 8మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. కంటి ఆసుపత్రి సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్, సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, ఏయస్. ప్రకాశరావు, జి.కృష్ణయ్య, తదితరులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# క్రికెట్ విజేతలకు బహుమతులు



**ఏన్కూర్,మే 7 ప్రజా జ్యోతి:** ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం సాయంత్రంతో ముగిశాయి. ప్రథమ బహుమతిని చీమలపాడు గెలుచుకోగా, రెండవ బహుమతిని ఎర్రబోడు తండా గెలుచుకుంది. ప్రథమ బహుమతి క్రింద 20 వేల రూపాయలను దాత బానోత్ వీరు నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ద్వితీయ బహుమతి క్రింద 10 వేల రూపాయలను దాతలు భూక్యా జగ్యా, భూక్యా రవి లు అందజేశారు. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు డి.ఆర్.కె బి వినోద్ కుమార్, భూక్య హరిదాస్, భూక్య నరసింహారావు, బాదావత్ నర`సింహారావు, భూక్య చంటి, బానోత్ నరసింహారావు, మాలోత్ చిరంజీవి, కేలోత్ జగ్యా, బాదావత్ లక్ష్మ, భూక్య రమేష్ పాల్గొన్నారు.

## నామా నాగేశ్వరరావు గెలిపించాలని నాగులవంచ గ్రామంలోని ఇంటింటా ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

**చింతకాని మే 7 (ప్రజా జ్యోతి):** ఒక అవకాశం ఇవ్వండి మేము కూడా పనులు అభివృద్ధి చేసి చూపిస్తాం ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్యకర్తలు ప్రచారంలోని దూసుకుపోతున్న టిఆర్ఎస్ నాయకులు



## ఘనంగా నిర్వహించిన షిరిడి సాయి మందిరం 15 వ వార్షికోత్సవం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి

**వైరా, మే 07 (ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని శాస్త్ర నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం షిరిడి సాయి మందిరం 15 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా గుడి నిర్మాణ దాత పొంగులేటి సుధాకర్ రెడ్డి గీతారెడ్డి దంపతులు మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో కి రావాలని శిరిడి సాయి బాబాకు పూల అభిషేక పూజలు హెూమం పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ పరిపాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని మరల పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం 400 సీట్లతో అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పొంగులేటి సుధా కర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ కొప్పు రావూరి వెంకటకృష్ణ, కార్య దర్శురంగా జనార్దన్ రావు, వ్యవస్థాపక చైర్మన్ పెనుగొండ రామారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ నాగయ్య, మిట్టపల్లి నరసింహ భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యొక్క మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దు.

- ఖమ్మం జిల్లా బిజెపి ఎస్టీ మోర్చ అధ్యక్షుడు రవి రాథోడ్
- బంజారా ప్రజలు బిజెపికి బ్రహ్మ రథం పడుతున్నారు

**ఖమ్మం మే 7 ప్రజా జ్యోతి.:** బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్ తొలగిస్తారని తప్పుడు ప్రచారం చేసి గిరిజన సమాజం యొక్క ఓట్లను దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ యొక్క మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని బిజెపికే బంజారాలు మద్దతు పలికి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఖమ్మం జిల్లా బిజెపి ఎస్టీ మోర్చ అధ్యక్షుడు రవి రాథోడ్ ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పాల్గొని ప్రజలను అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత, రాష్ట్రంలో సమ్మక్క సారలమ్మ పేరుతో గిరిజన యూనివర్సిటీని మంజూరు చేసిన పార్టీ బిజెపికే అవకాశం ఇవ్వాలని మీడియా ద్వారా ప్రజలను కోరారు. తండాల్లో బిజెపి ప్రచారం జోరుగా సాగుతోందని బంజారా ప్రజలు బిజెపికి బ్రహ్మ రథం పడుతున్నారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకులు కృష్ణ రాథోడ్, ఎస్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ మోహన్, మాజీ ఎంపీటీసీ వీరు నాయక్ పాల్గొన్నారు




# మోడీ తోనే టిడిపి వినోద్ రావుకే కమ్మ సమాజం ఓటు





**ఖమ్మం ప్రతినిధి మే 7 ప్రజాజ్యోతి:** మూడో సారి ప్రధాని కాబోతున్న మోడీని బలోపేతం చేయడంలో భాగంగా ఖమ్మం లో బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావును భారీ మెజారిటీతో గెలిపించి లోక్ సభకు పంపాలని ఖమ్మంలో మంగళవారం జరిగిన కమ్మ ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు పిలుపునిచ్చారు. బీజేపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన సప్తపది ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కమ్మ ఆత్మీయ సమ్మేళనం బీజేపీ అనుకూల వాతావరణం సృష్టించి ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ - నట సార్వభౌమ ఎన్ టీ రామారావు ఆత్మగౌరవం కాపాడడం కోసం కృషి చేస్తే, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడి విజన్ తెలుగు ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకుపోయిందని అన్నారు. ప్రియతమ ప్రధాని మోడీ విజన్ తో దేశంలో వివిధ ప్రాంతాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే మన ఖమ్మం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందని చెప్పారు. గత పది సంవత్సరాలుగా తనకు సేవా రంగంలో ఉన్న అనుభవం చూసి నరేంద్ర మోడీ తనకు అవకాశం ఇచ్చారని తెలిపారు. ఈ గడ్డ బిడ్డగా ఇక్కడి సమస్యలు తనకు తెలుసునని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. మన వాళ్ళు పెద్ద సంఖ్యలో విదేశాల్లో మంచి మంచి పొజిషన్లో ఉన్నారు, గానీ ఇక్కడి అభివృద్ధి శూన్యమని అన్నారు. ఐటీ హబ్, సోషల్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ వంటి ఆలోచనలు తనకు ఉన్నాయన్నారు. నరేంద్ర మోడీ దృష్టి మన ఖమ్మం మీద ఉండడం మన అదృష్టం అన్నారు. అందరూ ఎంపీ అభ్యర్థులే అనుకుని తెలుగు తమ్ముళ్లు అందరూ విజయం కోసం కృషిచే యాలని పిలుపునిచ్చారు. బస్తర్ రాజు, కాకతీయ వంశానికి చెందిన కమల్ చంద్ర భంజ్ దేవ్ కాకతీయ మాట్లాడుతూ- సేవా భావం గల మచ్చలేని మనిషి వినోద్ రావును గెలిపిస్తే అనేక కేంద్ర పథకాలు ఖమ్మంకు వస్తాయన్నారు. అన్నివర్గాల ప్రజలు శ్రేయస్సు కోసం పాటుపడే మోడీ దేశాన్ని ప్రగతి పథంలో పరుగులె త్తిస్తు న్నారని చెప్పారు. ఎన్‌టీఆర్, వారి కుమార్తె పురంధరేశ్వరి తమ రాజ ప్రాసాదానికి వచ్చారని, చంద్రబాబు నాయుడు కూడా తనకు పరిచయం ఉన్నవారేనని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్న తన తాతను కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపిందని, ఆ పార్టీని పారదోలాలని అన్నారు. 13 వ తేదీన ఉదయాన్నే వెళ్లి 4వ నంబర్ మీద ఉన్న కమలం పువ్వు గుర్తు మీద మీ విలువైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. కమ్మ సేవా సమితి ఆత్మీయ ఈ సమావేశంలో టిటిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిష్ చంద్ర,ఆర్ ఎం వరలక్ష్మి,కళ్యాణం లక్ష్మీపతి, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు గుత్తా సీతయ్య నున్న నవీన్ పృధ్వి లక్ష్మణ్‌లు, బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశ ప్రజలందరికీ ధర్మశాస్త్రం

- దాన్ని పరిరక్షించుకోవడం మనందరి కర్తవ్యం
- ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్




**ఖమ్మం మే 7 ప్రజా జ్యోతి.:** భారతదేశం ప్రజాస్వామ్య లౌకిక రాజ్యమని రాజ్యాంగం మన దేశానికి ఆత్మ వంటిదని దాన్ని పరిరక్షించుకోవడం మనందరి కర్తవ్యం అని ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ అన్నారు . మంగళవారం ఖమ్మం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశ ప్రజలందరికీ ధర్మ శాస్త్రమని దానివల్లనే ప్రపంచంలో భారతదేశానికి ఒక ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. కానీ ఈరోజు దాన్ని మార్చే కుట్ర జరుగు తున్నదని దాన్ని అడ్డుకోవలసిన బాధ్యత ప్రజా స్వామికవాదులైన మనందరిపై ఉందన్నారు. ప్రస్తుతం మన దేశం ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో 35వ స్థానంలో ఉందని, మతపరమైన ఉద్రిక్తలు ప్రజలమధ్య ద్వేషాన్ని పెంచే మత రాజకీయాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో సమాజంలో ప్రజా స్వామ్య విలువలు, లౌకిక సూత్రాలు, సామాజిక న్యాయం, సమానత్వం, సోదర భావం మరియు మతసామరస్యాన్ని పెంపొం దించేందుకు ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి కృషి చేస్తుందన్నారు. అంతే కాకుండా రాబోయే ఎన్నికలు సాధారణమైనవి కావని దేశ భవిష్య త్తును నిర్ణయించే ఎన్నికలని ప్రజలందరూ తమ ఓటును సద్వినియోగం చేసుకొని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ దేశాన్ని కాపాడే వారికి అధికారం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీన్ని పురస్క రించుకొని ఈనెల 8వ తేదీన సాయంత్రం 6 గంటలకు ఎస్ ఆర్ కన్వెన్షన్ ఎసి ఫంక్షన్ హాల్ లో రాబోయే ఎన్నికలు మన బాధ్యత అనే అంశంపై ఒక గొప్ప సెమినార్ నిర్వహించబడుతుందన్నారు .ఈ సెమినార్ లో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు శ్రీ పరకాల ప్రభాకర్, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్, రాష్ట్ర మాజీ కార్యదర్శి జనూనె- ఇస్లామి హింద్, తెలంగాణ, మొహమ్మద్ ఇల్యాస్ మరియు తదితర మేధావులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈ సెమినార్ కు కుల మతాలకతీతంగా ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ సెమినార్ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవ రెడ్డి విజయ్, ఇలియాస్, షేక్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

## బేషరతుగా 69 తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ కు మద్దతు

▫ 69 ఉద్యమకారుల సంఘం పెసిడెంటు మూలగుండ్ల శ్రీహరి



**ఖమ్మం మే 7 ప్రజా జ్యోతి :** మేము మొత్తం ఖమ్మం జిల్లా నుండి 2500 మంది ఉద్యమకారులు ఉన్నాము దానికి మా ఉద్యమకారుడు ఒకటికి నాలుగు చొప్పున లెక్క వేస్తే మొత్తం ఓటింగ్ సంఖ్య పదివేలు ఉంటుంది కాబట్టి మేమంతా ఒకే మాటగా నిలబడి పోరాడుతున్నాము .1969 ఉద్యమకారుల సంఘం ఖమ్మం జిల్లా నుండి మూలగుండ్ల శ్రీహరి ప్రెసిడెంట్ మనవి చేసుకొని విషయము ఏమనగా మేము ఖమ్మం జిల్లా నుండి ఒక సంఘంగా ఏర్పడి 2013 నుండి ఇప్పటివరకు ఆనాడు 69 లో చేసినటువంటి త్యాగాల గురించి చదువులు పాడు చేసుకుని అన్నింటా చెడిపోయి ఎన్నో కష్టాలకు దిగమింగుతూ గత ప్రభుత్వాన్ని ఎన్నో విధాలుగా ప్రాధేయపడి కాళ్ళు అరిగేలా తిరిగి చెడిపోయాం మాకు ఎలాంటి సాయం కాదు గాని ఏమీ చేయలేదు కావున మేమంతా కాంగ్రెస్కు మద్దతిస్తూ కాంగ్రెస్ ను గెలిపించుకున్నాం ఈనాటి కాంగ్రెస్ మాకు 250 గజాల జాగా ఇస్తామని, పెన్షన్ మరియు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, హెల్త్ కార్డు, ఫ్రీ బస్, ఆరోగ్యానికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తారని ముఖ్యమంత్రిని మేము కోరదమైనది . ఇప్పుడు పార్లమెంట్ ఎంపీ ఎలక్షన్లకు కూడా గతంలో చేసినట్టు కాంగ్రెస్కు మద్దతిస్తూ గతంలో ఏ విధంగా అయితే పోరాడేమో అదే విధంగా పోరాడి మళ్లీ ఎంపీ సీట్లు గెలిపించుకొని మా వంతుగా రేవంత్ అన్నను అడుగుతున్నాము మా కోరికలు నెరవేర్చి మాకు 250 గజాల జాగా ఇస్తామని మాటిచ్చారు దానికి తోడు ఒక డబల్ బెడ్ రూమ్ ఇల్లు హెల్త్ కార్డు ఉచిత బస్సు ట్రైన్ ప్రయాణము ఒక పెన్షన్ కల్పిస్తూ ఒక కమిటీని ఏర్పాటు చేసి మాకు అన్ని విధాలుగా సహకరిస్తారని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాదాసు నాగేశ్వరరావు, విప్పర్ల నాగేశ్వరరావు, తాహెర, పెద్ద అప్పారావు, శ్రీనివాసరావు, కామ్రేడ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీయే శ్రీ రామ రక్ష

కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని, కేసీఆరే సరైన నాయకుడని మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత అన్నారు. మంగళవారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులతో కలిసి భద్రాచలం పట్టణంలో ఆమె రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే మనం అధః పాతాళానికి పోయినట్లేనని, ఇప్పటికే ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం సతమతమవుతుందన్నారు. ఐదు నెలలు దాటినా వాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికే కాంగ్రెస్ పార్టీ అమలుకాని వాగ్దానాలు చేసిందని, ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వారి విధానాలతో విసిగిపోయారన్నారు. ప్రజలంతా ఇప్పుడు బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో మాట్లాడేందుకు మహబూబాబాద్ ఎంపీగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భద్రాచలం బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్‌లు మాట్లాడుతూ అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో పూర్తిగా విఫలమైందన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు

▫ వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ వీరారెడ్డి ఆధ్వర్యంలో నాయకన్ గూడెం, అజ్మీరా తండా, హర్యాన్ తండా, గోరీలపాడు నుంచి హస్తం గూటికి..



**కూసుమంచి మే 7 ప్రజా జ్యోతి.:** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం నుంచి కంచర్ల వీరారెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాల వారు మంగళవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగు లేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఇంకా అజ్మీర తండా, హర్యాన్ తండా, గోరిలపాడు నుంచి పలువురు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి వారం దరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్య క్రమాలు చేపడుతోందని తెలిపారు. అన్ని వర్గాల వారికి లబ్ధి కలుగుతుందని చెప్పారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయమించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి.. ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ లో చేరిన వారిలో.. మాజీ సర్పంచ్ రాములు,మాజీ రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు మండవ వీరా నాగుల్,మాజీ వార్డు సభ్యులు దానబోయిన నాగేశ్వరరావు, దానబోయిన శీను, బుర్రి యలమంచి,ఎండి అక్బర్ షరీఫ్, సావిత్రమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ఎంపీటీసీలు లింగారెడ్డి, సింగం దామోదర్, జహంగీర్ షరీఫ్, కాంగ్రెస్ నాయకులు మారోజు భీష్మ చారీ,గొల్లపూడి వీరన్న, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కంచర్ల సుధీర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ గెలిస్తే రిజర్వేషన్లు మాయం

▫ సామాజిక న్యాయం సాధిద్దాం , కేంద్రంలో మార్పు కోసం ఓటేద్దాం అనే రెండు పేజీల కరపత్రం ఆవిష్కరణ





**ఖమ్మం మే 7 ప్రజా జ్యోతి:** దేశ భవిష్యత్తును నిర్ణయించే పార్లమెంట్ ఎన్నికలు ప్రజల ఆర్థిక సామాజిక సమస్యల పరిష్కారానికి, కార్పొరేట్ సంస్థల దోపిడి వ్యవస్థలకు మధ్యన జరుగుతున్న ఎన్నికలుగా భావించి తీర్పు ఇవ్వాలని ప్రజా సంఘాల జేపీసీ చైర్మన్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో డాక్టర్ మల్లేశ్వర్ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం, సామాజిక న్యాయం సాధిద్దాం, కేంద్రంలో మార్పు కోసం ఓటేద్దాం అనే రెండు పేజీల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ పాలనలో ఎన్నడూ లేనంత స్థాయిలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని విద్యావంతులైన యువతీ, యువకులు ఉద్యోగాలు లభించక సాంఘిక భద్రత లేక ఆశాంతికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న రిజర్వేషన్లు కూడా తీసివేయడానికి కుట్ర జరుగుతుందని, భవిష్యత్తులో మోడీ గెలిస్తే రాజ్యాంగం తారుమారయ్యే అవకాశం ఉన్నదని , 80 కోట్ల పేద ప్రజలకు బ్రతకడం కత్తి మీద సాములా తయారవుతుందని ఆవేదన వెలుబుచ్చారు. అందుకోసం కాంగ్రెస్ ప్రకటించిన పంచ్ న్యాయ్, 25 అంశాల మేనిఫెస్టో బడుగుల జీవితాల్లో వెలుగు నింపుతుందని అందుకోసం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గట్టి ఎల్లయ్య, బీసీ సంఘం నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పెరిక కుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గజవెల్లి సత్యనారాయణ, బీసీ సంఘం నాయకులు బరుపటి ప్రసాద్, ముత్తినేని రత్నాకర్, బుడిమే విజయ్ కుమార్, సోమిశెట్టి రాధ శేఖర్, పాస్ నాయకులు అప్పని సతీష్ కుమార్, మేడిశెట్టి శ్రీనివాస్ రావు, కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు డాక్టర్ వంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బీఆర్ఎస్‌దే

ఖమ్మం-వరంగల్-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఆవిర్భవించిన నాటి నుంచి నాలుగు సార్లు ఎన్నికలు జరుగగా.. అన్ని సార్లూ బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని, ఈసారి కూడా గులాబీ జెండా ఎగురవేసేందుకు పట్టభద్రులు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్‌రెడ్డి మంగళవారం నల్లగొండలో నామినేషన్ వేశారు. మొదట నల్లగొండ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులోని లక్ష్మీ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చారు. అనంతరం మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి రాకేశ్‌రెడ్డి ఏఆర్ఓ, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు లక్ష్మీగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తేనే మండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు.